రావణకాష్టంపై భగ్గుమన్న నిరసన

పుంగనూరు, అంగళ్లలో శుక్రవారం జరిగిన టీడీపీ అల్లరిమూకల రాక్షసకాండను నిరసిస్తూ పలమనేరు, పుంగనూరు, కుప్పం నియోజకవర్గాల్లో శనివారం నిరసనలు మిన్నంటాయి. వైఎస్సార్‌ సీపీ ఆధ్వర్యంలో ప్రశాంతంగా బంద్‌ జరిగింది. అల్లర్లకు ప్రేరేపించిన చంద్రబాబుని అరెస్ట్‌ చేయాలంటూ నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే పోలీసులుపైనే రాళ్లతో తెగబడడం, వాహనాలను తగలబెట్టడం రావణకాష్టకు ప్రతీకగా ఉందని మండిపడ్డారు. మంత్రి పెద్దిరెడ్డికి వస్తున్న పేరును ఓర్వలేక, తమ పార్టీ పూర్తిగా భూస్థాపితమవుతుందనే అక్కసుతో దౌర్జన్యాలకు తెరతీశారని మండిపడ్డారు.


పలమనేరు: చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, నాయకులు

పలమనేరు: పుంగనూరు ఘటనకు కారణమైన చంద్రబాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పలమనేరు పట్టణం, మండలంలో శనివారం బంద్‌ విజయవంతమైంది. పట్టణంలోని అంబేడ్కర్‌ సర్కిల్‌ వద్ద చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎమ్మెల్యే వెంకటేగౌడ నాయకులతో కలసి పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణ నాయకులు, రూరల్‌ మండల నాయకులు మాట్లాడుతూ దాడికి కారణమైన చంద్రబాబు, ఆయన రౌడీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. పట్టణంలోని పలు దుకాణాలు స్వచ్ఛందంగా మూతబడ్డాయి. ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితంకావడంతో బస్టాండు బోసిపోయింది. ప్రధాన రహదారులు ఖాళీగా కనిపించాయి. ఏఎంసీ చైర్మన్‌ హేమంత్‌కుమార్‌ రెడ్డి, వైఎస్సార్‌ సీపీ రాష్ట్ర కన్వీనర్‌ మురళీకృష్ణ, మండల కన్వీనర్‌ బాలాజీనాయుడు, ఆస్పత్రి కమిటీ చైర్మన్‌ చెంగారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రఘునాథ్‌, రాజారెడ్డి, ఏఎంసీ మాజీ అధ్యక్షుడు ప్రహ్లాద, మున్సిపల్‌ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ అనుబంధ విభాగాలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసులపై దాడి అమానుషం

పెద్దపంజాణి: శాంతి భద్రతలను పరిరక్షించే పోలీసులపై టీడీపీ దౌర్జన్యకాండ అమానుషమని, ఇదేనా చంద్రబాబు రాజకీయ అనుభవం అని ఎంపీపీ రెడ్డెప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ బాగారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం పుంగనూరు, అంగళ్లలో టీడీపీ మూకల దౌర్జన్యకాండలను నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలోని పలమనేరు–పుంగనూరు జాతీయ రహదారిపై ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలసి ధర్నా నిర్వహించారు. చంద్రబాబు డౌన్‌ డౌన్‌ అంటూ నినాదాలు చేశారు. వైస్‌ ఎంపీపీలు జీడీబాబు, ఆంజమ్మ, సింగిల్‌విండో చైర్మెన్‌ ఓబుల్‌రెడ్డి, అగ్రికల్చర్‌ బోర్డ్‌ చైర్మెన్‌ వెంకటరమణారెడ్డి, జిల్లా కార్యదర్శులు తమ్మిరెడ్డి, మాకయ్య, ఎస్‌హెచ్‌ఆర్సీ ఏపీసెల్‌ అధ్యక్షుడు(ఆర్టీఐ) ఆంజప్ప, కో–ఆప్షన్‌ సభ్యుడు రహంతుల్లా, సర్పంచుల సంఘం అధ్యక్షుడు హరినాథ్‌, ఏఎంసీ డైరెక్టర్‌ సురేష్‌ పాల్గొన్నారు.

గంగవరంలో బంద్‌

గంగవరం: పుంగనూరు, అంగళ్లలో టీడీపీ మూకల దౌర్జన్యకాండలను నిరసిస్తూ శనివారం గంగవరంలో వైఎస్సార్‌ సీపీ ఆధ్వర్యంలో బంద్‌ జరిగింది. పార్టీ శ్రేణులు రహదారిపై టైర్లు కాల్చి డౌన్‌డౌన్‌ చంద్రబాబు అంటూ నిరసన వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గ ప్రజల్లో మంత్రి పెద్దిరెడ్డికి వస్తున్న పేరును ఓర్వలేక, తమ పార్టీ పూర్తిగా భూస్థాపితమవుతుందనే అక్కసుతో దౌర్జన్యాలకు తెరతీశారని మండిపడ్డారు. పోలీసులపై దాడులకు దిగిన వారిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్‌ చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్‌ ప్రహ్లాద, వైఎస్సార్‌ సీపీ గంగవరం, పలమనేరు రూరల్‌ మండల కన్వీనర్‌లు మోహన్‌రెడ్డి, బాలాజీనాయుడు, పలమ నేరు ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌ చెంగారెడ్డి, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, వినోద్‌రెడ్డి, రాధాకృష్ణ, రెడ్డి, విజయ్‌, చిట్టి, బాబు, దాదుల్లా, మహేష్‌ పాల్గొన్నారు.

సైకిల్‌ పార్టీ– సైకో పార్టీ

బైరెడ్డిపల్లె: పుంగనూరులో టీడీపీ సృష్టించిన విధ్వంసాన్ని నిరసిస్తూ, పోలీసులపై దాడిని ప్రజాస్వామ్యంపై దాడిగా ఖండిస్తూ చేపట్టిన బంద్‌ శనివారం బైరెడ్డిపల్లెలో ప్రశాంతంగా ముగిసింది. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. సైకిల్‌ పార్టీ– సైకో పార్టీ, చంద్రబాబు డౌన్‌ డౌన్‌ అంటూ నినాదాలు చేశారు. మానవహారం చేపట్టారు. వైఎస్సార్‌సీపీ రాజంపేట ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి మాట్లాడుతూ నరహంతకుడుగా మారి చంద్రబాబు అరాచక రాజకీయాలు చేస్తూ జిల్లాలో టీడీపీ గూండాలను రెచ్చగొట్టి రక్తపాతం సృష్టించారని ఆరోపించారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి దయానందగౌడు, వైస్‌ ఎంపీపీలు నారాయణస్వామి, రూప, సర్పంచులు రమణారెడ్డి, వెంకటేష్‌,బాలకృష్ణగౌడు, రవిచంద్ర, దేవేంద్రరెడ్డి, నారాయణరెడ్డి, రాజప్ప, ఎంపీటీసీ సభ్యులు నాగరాజ, సురేష్‌, జగదీష్‌, వినాయకం, మండల సచివాలయ కన్వీనర్‌ కార్తీక్‌, సోషియల్‌ మీడియా కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.


కుప్పంలో ద్విచక్ర వాహనాలతో నిరసన ర్యాలీ


రామకుప్పంలో వైఎస్సార్‌సీపీ ధర్నా

కుప్పంలో బంద్‌ ప్రశాంతం

కుప్పం: పుంగనూరు, అంగళ్లలో టీడీపీ అరాచకాలకు నిరసనగా జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ భరత్‌ ఆధ్వర్యంలో కుప్పంలో శనివారం స్వచ్ఛందంగా బంద్‌ జరిగింది. బైక్‌ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్‌ వాహనాలు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్‌ పట్టణంలోని అంబేడ్కర్‌, వైఎస్సార్‌ విగ్రహాలకు నివాళులు అర్పించి, చంద్రబాబు హింసా రాజకీయాలకు తెరతీశారని ఆరోపించారు.

రామకుప్పంలో..

రామకుప్పం: ఓటమి భయంతోనే చంద్రబాబు తన పార్టీ కార్యకర్తలను దాడులకు ఉసిగొలుపుతున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ విజలాపురం బాబురెడ్డి చెప్పారు. రామకుప్పంలో దుకాణదారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి పుంగనూరు ఘటనలో గాయపడిన పోలీసులకు సంఘీభావం తెలిపారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, పార్టీ కో కన్వీనర్‌ చంద్రారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె: చంద్రబాబు నాయుడు పోలీసులపైనే దాడి చేయించడం నీచమైన చర్య అని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు. శనివారం వారు ఆర్టీసీ బస్టాండ్‌ రోడ్డులో చంద్రబాబు తీరును ఎండగడుతూ ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ కృష్ణమూర్తి, నాయకులు పాల్గొన్నారు.






పలమనేరు: చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం, పలమనేరు మండల నాయకుల నిరసన, గంగవరం : బంద్‌లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, బైరెడ్డిపల్లె: మానవహారంతో నిరసన, పెద్దపంజాణి: ధర్నా చేస్తున్న వైఎస్సార్‌ సీపీ నాయకులు

క్లుప్తంగా

నిత్యార్చన సేవకు రూ. 60వేలు విరాళం


దాతను సత్కరించిన ఆలయ సిబ్బంది

గంగవరం: మండలంలోని కీలపట్లలో టీటీడీ అనుబంధం ఉన్న ప్రముఖ శ్రీకోనేటిరాయ స్వామి ఆలయానికి రూ.60వేలు విరాళంగా అందింది. పలమనేరుకు చెందిన వెంకటాచలంశెట్టి శనివారం ఆలయానికి విచ్చేసి పర్యవేక్షకులు గజేంద్ర, ప్రధానార్చకులు దేవరాజాచార్యాను కలిసి విరాళాన్ని అందజేశారు. స్వామి వారి నిత్య అర్చన సేవకు ఈ నగదు వినియోగిస్తామని టెంపుల్‌ ఇన్‌స్పెక్టర్‌ తెలిపారు.

సీనియర్‌ అసిస్టెంట్‌ మృతి


సుబ్రమణ్యం (ఫైల్‌)

పెద్దపంజాణి: పలమనేరు రెవెన్యూ డివిజన్‌ కార్యాలయంలో సీనియర్‌ అసిస్టెంటుగా పనిచేస్తున్న మండలంలోని రాయలపేట గ్రామానికి చెందిన డి.సుబ్రమణ్యం మృతి చెందారు. అనారోగ్యానికి గురై బెంగుళూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. సమాచారం అందుకున్న ఎంపీపీ రెడ్డెప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ బాగారెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్‌ ఓబుల్‌రెడ్డి, అగ్రికల్చర్‌ బోర్డ్‌ చైర్మెన్‌ రమణారెడ్డి శనివారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

కారు ఢీకొని వ్యక్తికి గాయాలు


గాయపడిన చంద్రశేఖర్‌

పుంగనూరు: అతివేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో ద్విచక్రవాహనదారుడు తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు, భీమగానిపల్లెకు చెందిన చంద్రశేఖర్‌(30) ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు బాలాజీకాలనీ వద్ద వేగంగా ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఆయన్ను 108 సిబ్బంది ఆస్పత్రికి తరలించారు.

నేడు చౌడేపల్లెలో మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

చౌడేపల్లె: మండలంలోని పలు ప్రాంతాల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఆమినిగుంటలో ఆర్‌ఓ ప్లాంట్‌ ప్రారంభించనున్నట్లు చెప్పారు. చౌడేపల్లె, కొండామర్రి, దిగువపల్లె, కాగతి, కాటిపేరి, పుదిపట్ల, పెద్దయల్లకుంట్ల ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్లను మంత్రి ప్రారంభించనున్నారు. బోయకొండలో విద్యుదీకరణ పనులు ప్రారంభం, నూతన కళ్యాణ కట్టను ప్రారంభించిన తరువాత నాయకులతో సమావేశం కానున్నారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు విధిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

8 నుంచి ఆడికృత్తిక ఉత్సవాలు


సుబ్రమణ్యస్వామి

పెద్దపంజాణి: మండలంలోని నాగిరెడ్డిపల్లి పంచాయతీ సూరకుంట్ల సమీపంలోని బోడికొండపై వెలసిన శ్రీమునీశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు ఆడికృత్తిక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి రోజూ పగలు అభిషేకం, అన్నదానం, రాత్రి వీధి నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. 9వ తేదీ రాత్రి పుష్పపల్లకి సేవ కూడా ఉంటుందని తెలిపారు. కాగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

సీఐగా కృష్ణారెడ్డి



చౌడేపల్లె: పుంగనూరు రూరల్‌ సర్కిల్‌ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.కృష్ణారెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన హిందూపురం రూరల్‌ సర్కిల్‌ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన మధుసూదనరెడ్డి రైల్వేకోడూరుకు బదిలీ అయ్యారు. ప్రజల సంరక్షణతోపాటు నేరాలను నివారించడానికి కృషి చేస్తామన్నారు.

వేడుకగా కల్యాణోత్సవం



సదుం: మండలంలోని నడిగడ్డ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణోత్సవం శనివారం సాయంత్రం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కనులపండువగా జరిగింది. ఉదయం స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో ఊరేగించారు. ఆలయం వద్ద అన్నదానం చేశారు.

నేడు ఎన్జీఓల సమావేశం

పలమనేరు: పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఏపీఎన్జీవోల సమావేశం ఆదివారం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు ఆనంద్‌ బాబు శనివారం తెలిపారు. ఈనెల 21న విజయవాడలో జరిగే రాష్ట్ర మహా సభలను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

చంద్రబాబుపై కేసు నమోదు చేయాలి


బంద్‌లో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్‌ శ్రీనివాసులు

వి.కోట: ప్రాజెక్టుల పరిశీలన ముసుగులో పుంగనూరులో అల్లర్లు సృష్టించి, వైఎస్సార్‌సీపీ నాయకులు, పోలీసులపై దాడులకు కారకుడైన చంద్రబాబు నాయుడుపై క్రిమినల్‌ కేసు నమోదు చేసి అరెస్ట్‌ చేయాలని జెడ్పీ చైర్మన్‌ శ్రీనివాసులు డిమాండ్‌ చేశారు. పుంగనూరు రావణకాష్టంపై నిరసన వ్యక్తం చేస్తూ శనివారం పట్టణంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బంద్‌ నిర్వహించి, చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. జెడ్పీ చైర్మెన్‌ మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో ప్రజాదరణ ఉన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎదుర్కోలేక టీడీపీ శ్రేణులను రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించి నీచరాజకీయాలకు తెరతీశారని మండిపడ్డారు. కుట్రరాజకీయాలను మానుకోకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజలు టీడీపీని తగుబుద్ధి చెబుతారన్నారు. ప్రజలకు రక్షణ కవచాలుగా ఉన్న పోలీసులపై వీధి రౌడీల్లా దాడులు చేసి, తీవ్రంగా గాయపరిచిన టీడీపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఎంపీపీ యువరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్‌ నాగరాజు, మండల కన్వీనర్‌ బాలుగురునాథ్‌, వైస్‌ ఎంపీపీలు లక్ష్మణ్‌రెడ్డి, తమీమ్‌ఖాన్‌, నాయకులు ప్రతాప్‌రెడ్డి, రమేష్‌, కుమార్‌రాజా, అమరనాథ్‌, నరేంద్ర, సతీష్‌, పూలనాగ, వేణుఆచారి, లతీఫ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే బాబు కుట్ర రాజకీయాలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: ఈసారి ఓడితే ఇక టీడీపీ కనిపించకుండా పోతుందనే భయంతోనే చంద్రబాబు నీచ, కుట్ర రాజకీయాలకు తెరదీశారని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ విమర్శించారు. పుంగనూరు ఘటనకు నిరసనగా వైఎస్సార్‌సీపీ శనివారం పలమనేరులో నిర్వహించిన బంద్‌లో ఆయన చంద్రబాబు తీరుపై మండిపడ్డారు. జనం స్వచ్ఛందంగా బంద్‌ను విజయవంతం చేశారంటే చంద్రబాబుపై ఎంత అసహనం ఉందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి, ప్రాంతాలమధ్య చిచ్చుపెట్టి ఓట్లేసుకోవాలని ఆయన కలలు గంటున్నారని విమర్శించారు. ఆయనను రక్షించేందుకు బందోబస్తుకు వచ్చిన పోలీసులపై కార్యకర్తలతో దాడి చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. నలభై ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్నట్లు చెబుతున్న చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా ఆటలిక చెల్లవన్నారు. చంద్రబాబుపై క్రిమినల్‌ కేసు నమోదు చేయాలని డిమాండ్‌ చేశారు.

ప్రజాసేవ చేయడానికే కుప్పంలో ఉంటున్నా..

- మా కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఇక్కడే ఉన్నాయి
- చంద్రబాబుకు కుప్పంలో కనీసం ఓటు కూడా లేదు
- ఆయన కుటుంబ సభ్యులకు కుప్పం ఎక్కడుందో కూడా తెలియదు
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ భరత్‌


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్‌

కుప్పం: 'నేను కుప్పం వాసి.. ఇక్కడే ఉంటా.. ప్రజాసేవ చేస్తూ మీలో ఒక్కడిగా జీవిస్తా' అని ఎమ్మెల్సీ భరత్‌ అన్నారు. శనివారం కుప్పం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌ చేసిన సవాల్‌కు ధీటుగా స్పందించారు. తాను కుప్పంలో నివాసం ఉంటున్నానని, తనతో పాటు తన కుటుంబ సభ్యుల ఓటు హక్కు కూడా ఇక్కడే ఉన్నాయన్నారు. తన తండ్రి చంద్రమౌళి కుప్పం నుంచి రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయినా, తన కుటుంబం అంతా కుప్పంలోనే ఉందని తెలిపారు. 35 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న చంద్రబాబుకు ఇక్కడ ఓటు లేదని, ఆయన కుటుంబ సభ్యులకు కుప్పం ఎక్కడ ఉందో తెలియదని దుయ్యబట్టారు. ఎమ్మెల్సీగా గెలుపొందిన తరువాత కుప్పం వచ్చిన శ్రీకాంత్‌ కూడా స్థానికుడు కాదని, చుట్టం చూపుగా వచ్చిన వ్యక్తేనని అన్నారు. అలాగే చంద్రబాబు సృష్టించిన విధ్వంసానికి నిరసనగా వైఎస్సార్‌సీపీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లావ్యాప్తంగా బంద్‌కు సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అడ్డుకోమని చెప్పేది చంద్రబాబే..

కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్‌ విద్యాసాగర్‌ మాట్లాడుతూ తన కార్యకర్తలను రెచ్చగొట్టడంలో చంద్రబాబు సిద్ధహస్తుడన్నారు. తాను టీడీపీలో ఉన్నప్పుడు కుప్పం వచ్చినా, ఇతర పార్టీ నేతలను అడ్డుకోమని చెప్పేది కూడా ఆయనే అన్నారు. అప్పట్లో లక్ష్మీపార్వతి, మోహన్‌ బాబు, విజయశాంతి, బైరెడ్డి రాజశేఖర్‌ రెడ్డి కుప్పం వచ్చినప్పుడు రెచ్చగొట్టి అడ్డుకోమన్నారని గుర్తు చేశారు. గతేడాది ఆగస్టులో కుప్పం పర్యటన సందర్భంగా టీడీపీ రౌడీలతో అరాచకం సృష్టించారని, ఇప్పుడు పుంగనూరు, అంగళ్లలో పోలీసులపైనే దాడి చేయించారని ఆరోపించారు. చంద్రబాబు పేరును ఎఫ్‌ఐఆర్‌లో మొదటి నిందితుడిగా చేర్చాలని ఆయన డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ డాక్టర్‌ సుధీర్‌, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పుంగనూరులో ఆగ్రహ జ్వాలలు


పుంగనూరులో మోటారు సైకిల్‌ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పుంగనూరు: టీడీపీ గూండాలు పోలీసులపై చేసిన దాడులకు నిరసనగా పుంగనూరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ చేపట్టిన బంద్‌ విజయవంతంగా ముగిసింది. మున్సిపల్‌ చైర్మన్‌ అలీమ్‌బాషా, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, జిల్లా వక్ఫ్‌ బోర్డు చైర్మన్‌ అమ్ము, పీకేఎం ఉడా చైర్మన్‌ వెంకటరెడ్డి యాదవ్‌, నియోజకవర్గ పరిశీలకుడు జింకా వెంకటాచలపతి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో బంద్‌ నిర్వహించారు. వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. పాఠశాలలు, కార్యాలయాలు మూతపడ్డాయి. వైఎస్సార్‌సీపీ నాయకులు మోటారు సైకిల్‌ ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్‌ సర్కిల్‌లో జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీమ జిల్లాల మైనారిటీ సెల్‌ ఇన్‌చార్జ్‌ ఫక్రుద్దీన్‌ షరీఫ్‌, ఏఎంసీ చైర్మన్‌ అమరనాథరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్‌ నాగరాజారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రారెడ్డి యాదవ్‌, రాజశేఖర్‌రెడ్డి, జయరామిరెడ్డి, రాజేష్‌, సురేష్‌, సురేంద్రరెడ్డి, సుబ్రమణ్యం, రమణ, ఇంతియాజ్‌ఖాన్‌, ఖాన్‌, రిజ్వీ, మునిరాజ, బావాజాన్‌ తదితరులు పాల్గొన్నారు.

సదుం మండలంలో..

మండలంలో ఉదయం నుంచే వ్యాపారస్తులు దుకాణాలు మూసి వేసి బంద్‌కు మద్దతు పలికారు. వాహనాల రాకపోకలు సాయంత్రం వరకు నిలిచిపోయాయి. వైఎస్సార్‌సీపీ శ్రేణులు బస్టాండులో నిరసన తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, సింగిల్‌ విండో చైర్మన్‌ తిమ్మారెడ్డి, వైస్‌ చైర్మన్‌ రమేష్‌రెడ్డి, ఏఎంసీ వైస్‌ చైర్మన్‌ శివారెడ్డి, కృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్‌ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్‌ మండల కన్వీనర్‌ ప్రకాష్‌రెడ్డి, ఇమ్రాన్‌, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పులిచెర్ల మండలంలో..

పులిచెర్ల(కల్లూరు): మండల కేంద్రంలోని కల్లూరు నాలుగు రోడ్ల కూడలిలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిరసన తెలిపాయి. వ్యాపారులు దుకాణాలు మూసివేసి సంపూర్ణ బంద్‌ పాటించారు. వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ మురళీధర్‌, రెడ్డీశ్వరరెడ్డి, నాదమునిరెడ్డి, ఎస్‌ఎస్‌ రెడ్డి ప్రకాష్‌, పోకల చంద్ర, షకూర్‌, రెడ్డి అహమ్మద్‌, సౌకత్‌అలీ, భాస్కరరెడ్డి, దామోదర్‌, మునీశ్వర, శ్రీనివాసులు, గోవిందరెడ్డి, సంతోష్‌ , రమణ పాల్గొన్నారు.



సదుం: నిరసన తెలుపుతున్న పెద్దిరెడ్డి, నాయకులు, కల్లూరులో ధర్నా

సోమల మండలంలో..




సోమల: మండల కేంద్రంలో ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్‌,నాగేశ్వరరావు అధ్యక్షతన చంద్రబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పెద్ద ఉప్పరపల్లెలో పార్టీ మండల కన్వీనర్‌ గంగాధరం, కందూరులో సర్పంచ్‌ బాషా మసూద్‌, నంజంపేటలో సర్పంచ్‌ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బంద్‌ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం భాస్కర్‌, మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, సింగిల్‌ విండో చైర్మన్‌ డాక్టర్‌ వెంకటేశ్వరరావు, జేసీఎస్‌ మండల కన్వీనర్‌ మధు, నేతలు వీవీ రమణ, పీఎల్‌ఆర్‌ రాజారెడ్డి, రమణయ్య, జయరాం, రెడ్డెప్ప, బగ్గిడి, నాగరాజ, సుజాత, రమణ, గొస్పీర్‌, ఆటో యూనియన్‌ అధ్యక్షుడు మునిరాజ పాల్గొన్నారు.

చౌడేపల్లె మండలంలో..


చౌడేపల్లె: మండల కేంద్రంలో వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. బస్టాండు కూడలిలో నల్లరిబ్బన్లతో నిరసన తెలిపారు. చంద్రబాబు దిష్టి బొమ్మను దహనం చేశారు. ఎంపీపీ రామమూర్తి, మాజీ ఎంపీపీలు రెడ్డిప్రకాష్‌, అంజిబాబు, రుక్మిణమ్మ, వైస్‌ ఎంపీపీలు సుధాకర్‌రెడ్డి, నరసింహ యాదవ్‌, కాపుయువత రాష్ట్ర అధ్యక్షుడు మిద్దింటి కిషోర్‌బాబు, సింగిల్‌విండో చైర్మన్‌ రవిచంద్రారెడ్డి, రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్‌ డైరెక్టర్‌ లడ్డూ రమణ, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్‌ కల్యాణ్‌, సర్పంచులు, వరుణ్‌, కృష్ణారెడ్డి, ఓబుల్‌రెడ్డి, రఘు రామిరెడ్డి, షంషీర్‌ బాషా, నేతలు నాగరాజ, చిన్నప్ప, శంకరప్ప, రమేష్‌బాబు, గోవిందయ్య, అల్తాఫ్‌, మహమ్మదాలి, సద్దాం, రవిరెడ్డి, విజయ్‌కుమార్‌, సుబ్రమణ్యం, వెంకటరమణ, నజీర్‌, డిష్‌ సూరి, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల మండలంలో..

రొంపిచెర్ల: మండల కేంద్రంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేసి, చంద్రబాబు దిష్టి బొమ్మను దహనం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్‌ రెడ్డి, మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ సలీంబాషా, సర్పంచ్‌లు ఇబ్రహీంఖాన్‌, నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కోటా వెంకటరమణ, యుగంధర్‌ రెడ్డి, శ్రీనాథనాయుడు, విజయశేఖర్‌, ప్రసాద్‌రెడ్డి, ప్రకాష్‌ రెడ్డి, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, భాస్కర్‌రెడ్డి, విజయభాస్కర్‌ రెడ్డి, రవీంద్ర, సుధాకర్‌ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





సోమలలో చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం, చౌడేపల్లెలో నల్ల బ్యాడ్జిలతో నిరసన, రొంపిచెర్లలో చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం

పంటల సాగుపై అవగాహన


వరినాట్లను పిల్లలకు చూపిస్తున్న ఉపాధ్యాయులు

పలమనేరు: పుస్తకాల్లోని పాఠాలే కాకుండా కాస్త భిన్నంగా మనం తినే ఆహారం ఎక్కడినుంచి వస్తుంది, పంటల సాగు ఎలా చేస్తారనే విషయాలను ప్రత్యక్షంగా చూపేలా మండలంలోని సంబార్‌పూర్‌ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులతో కలిసి పిల్లలకు సేద్యంపై క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి శనివారం నోబ్యాగ్‌డే సందర్భంగా గ్రామ సమీపంలోని పంటపొలాల్లో మనోవికాసాన్ని నింపేలా కార్యక్రమం నిర్వహించారు. రైతులతో ముచ్చటించారు.

వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీలో చేరిక


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్సీ భరత్‌, నాయకులు

శాంతిపురం: మండలంలోని కడపల్లి పంచాయతీకి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు మండల కన్వీనర్‌ బుల్లెట్‌ దండపాణి ఆధ్వర్యంలో వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీలో చేరారు. శనివారం కుప్పం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్‌ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. బీఎం గొల్లపల్లికి చెందిన మురుగయ్య, వెంకట్రామప్ప, శంకరప్ప, బీరకుప్పానికి చెందిన అశోక్‌కుమార్‌, వెంకటరామన్‌, హొసరాయన్‌, హేమంత్‌, సుధాకర్‌ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామరాజ్యాన్ని తలపిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి పాలన నచ్చడంతోనే మద్దతుగా నిలిచేందుకు తాము వైఎస్సార్‌సీపీలో చేరామని తెలిపారు. చంద్రబాబు పాలనకు, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఉన్న తేడాను గమనిస్తే ఇంతకాలం తాము ఎందుకు టీడీపీలో ఉన్నామా ? అని బాధపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ఎంపీటీసీలు శేఖర్‌, ఆర్ముగం, నాయకులు కృష్ణ, బుజ్జి, సాగర్‌, గోవిందన్‌, చంద్ర పాల్గొన్నారు.